క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



చిట్యాల : నగదు అందజేస్తున్న స్నేహితులు

చిట్యాల : ఉరుమడ్ల గ్రామానికి చెందిన బెలిజ అరుణ్‌కుమార్ భార్య మమత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. దీంతో అరుణ్‌కుమార్‌తో కలిసి ఆ గ్రామ జెడ్పీహెచ్‌ఎస్‌లో చదువుకున్న 2003–04 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు తమ స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. వారు సేకరించిన రూ.50 వేల నగదును గురువారం అరుణ్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాకాల లింగస్వామి, ఉయ్యాల లింగస్వామి, గంగాపురం రాము, రాచమల్ల శ్రీనివాస్, కొయ్యాడి సత్యనారాయణ, సాగర్ల వెంకన్న, బైరు వెంకన్న పాల్గొన్నారు.

కేతేపల్లి : గుడివాడ గ్రామానికి చెందిన నర్సింగ్ మహేష్(28) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. మహేష్ మృతదేహాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేపూరి రవీందర్ వేర్వేరుగా సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, గుడివాడ సర్పంచ్ కట్ట శ్రవణ్, బీజేపీ మండల అధ్యక్షుడు రాచకొండ గోపి తదితరులు ఉన్నారు.

ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలి

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామానికి చెందిన దళిత యువకుడు కోట శ్రీనివాస్‌ను విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించి చితకబాదిన కేతేపల్లి ఎస్‌ఐపై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం కేతేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ అమలవుతోందని ఓవైపు ప్రభుత్వం ప్రకటిస్తుంటే జిల్లాలో మాత్రం పలువురు పోలీసులు దళితులపై అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పందిరి రమేష్, వంగూరి రాము, వంగూరి ప్రసాద్, మాచర్ల సైదులు, ఆకారపు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నల్లగొండ క్రైం : ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరుతూ టూటౌన్ పోలీసులు గురువారం పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు తగిన ఆధారాలను వాహనం వెంట పెట్టుకోవాలని కోరారు. వాహనాలపై ఉన్న జరిమానాలను ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా ఉంటుందని తెలిపారు. ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి, సంపత్, పీసీలు శంకర్, బాలకోటి, సత్యనారాయణ, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు ధర్మసమాజ్




పార్టీ లక్ష్యాలను వివరిస్తున్న నాయకులు

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండలంలోని తేరట్‌పల్లి గ్రామంలో గడప గడపకు ధర్మ సమాజ్ పార్టీ పరిచయ కార్యక్రమాన్ని గురువారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ లక్ష్యాలను ప్రజలకు తెలియజేశారు. మండల ప్రచార కమిటీ నాయకులు లింగయన్, అజయ్, నాగరాజు, రవితేజ భిక్షం తదితరులు ఉన్నారు.

బీజేపీకి మద్దతివ్వాలి

చిట్యాల: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా బీజేపీకి మద్దతుగా నిలవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేపూరి రవీందర్ కోరారు. బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎలికట్టె గ్రామంలో గురువారం నిర్వహించిన ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల రూరల్ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, ఎలికట్టె బూత్ అధ్యక్షుడు గుడిపాటి సందీప్, గంజి గోవర్దన్, కోనబోయిన లింగస్వామి, రావుల వెంకన్న, ఈదుల పవన్, శ్రీనివాస్, నవీన్, రాజు, సందీప్ పాల్గొన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ



నల్లగొండలోని ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కంచర్ల



నకిరేకల్ : శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామగిరి(నల్లగొండ) : బక్రీద్ వేడుకలు గురువారం నల్లగొండ పట్టణంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని మునుగోడు రోడ్డులో గల ఈద్గాతోపాటు ప్రధాన మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎస్పీ అపూర్వరావు, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, గుత్తా అమిత్‌రెడ్డిలు ఈద్గా వద్ద ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నివాసం వద్ద పలువురు నాయకులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు బషీరుద్దీన్, ఈద్గా కమిటీ కార్యదర్శి డాక్టర్ ఎంఏ. హఫీజ్‌ఖాన్, మైనార్టీ నాయకులు జాఫర్, రహీం ఖాన్, డాక్టర్ ఏఏఖాన్, ఖయ్యూం బేగ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : బక్రీద్ వేడుకలను గురువారం నకిరేకల్ పట్టణంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ నేత దైద రవీందర్ వేర్వేరుగా హాజరై ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు గురువారం బక్రీద్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, పీసీసీ నేత వేదాసు శ్రీధర్, గుండా జలందర్‌రెడ్డి, గుణగంటి రాజు కేతేపల్లిలో ముస్లింలను కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఎండీ యూసుఫ్‌జానీ, ఎస్‌డీ ఇబ్రహీం, నాజం అలీ, ఎస్‌కే నాజర్, ఎస్‌కే జావిద్, ఎండీ.అబ్బాస్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : బక్రీద్ వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కట్టంగూర్, అయిటిపాముల, బొల్లేపల్లి, పామనగుండ్ల, పరడ, ఈదులూరులో మసీదు, దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వినాయత్ అలీ, జాఫర్, జానీపాష, ఆజంఖాన్, ఇస్మాన్‌ఖాన్, జాఫర్, జానీ, అక్రమ్, అంజత్ పాల్గొన్నారు.

చిట్యాల: బక్రీద్ వేడుకలను చిట్యాల, పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి గ్రామాల్లో గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ముస్లింలకు చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి,, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, జిట్ట బొందయ్య, నారబోయిన శ్రీనివాసులు, రాజయ్య, జోగ్రిగల వెంకన్న శుభాకాంక్షలు తెలిపారు.

శాలిగౌరారం : బక్రీద్ వేడుకలను మండలంలో గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ చైర్మన్

నార్కట్‌పల్లి : బక్రీద్ పర్వదినం సందర్భంగా మండలంలోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక వార్డు సభ్యుడు అజీజ్ ఇంటికి జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్దకు మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య వెళ్లి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్, షబ్బీర్‌అలీ, యాసిన్‌ఖాన్, కరీం ఖాన్, దూదిమెట్ల వెంకటేశ్వర్లు , నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : గట్టుప్పల, చండూరు మండలాల్లో బక్రీద్ పండుగను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మర్రిగూడ : మండలవ్యాప్తంగా బక్రీద్ వేడుకలను గురువారం ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జబ్బార్, వహీద్, జందార్, సలీం, యాసిన్, రజాక్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.



చండూరు : వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు



శుభాకాంక్షలు తెలుపుతున్న నల్లగొండ డీఎస్పీ



జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద చిన్నారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ అపూర్వ రావు



నార్కట్‌పల్లి : శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి



బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



చిట్యాల : బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ చినవెంకట్‌రెడ్డి

కమిషనర్‌కు వినతి

నల్లగొండ టూటౌన్ : మున్సిపల్ పరిధిలోని కతాల్‌గూడ నుంచి అర్బన్ కాలనీ వరకు వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారిందని, మట్టి పోసి గుంతలు పూడ్చాలని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దండెంపల్లి సత్తయ్య గురువారం మున్సిపల్ కమిషనర్ రమణాచారికి వినతి పత్రం అందజేశారు. చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్డుపై వర్షం నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని వివరించారు.

పాల సంఘం చైర్మన్‌గా కవిత

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘానికి గురువారం ఎన్నికలు నిర్వహించారు. సంఘం చైర్మన్‌గా మాయిని కవిత, డైరెక్టర్లుగా రత్నం అండాలు, గోపగోని కవిత ఎన్నికయ్యారు.

ఐసెట్‌లో ఎన్జీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నల్లగొండ : నల్లగొండ ఎన్జీ కళాశాలకు చెందిన రావుల అనురాగ్ గురువారం ప్రకటించిన టీఎస్ ఐసెట్ ఫలితాల్లో స్టేట్ 261వ ర్యాంకు సాధించగా, బొల్లెద్దు వర్షిత్ 500వ ర్యాంకు, పందిరి గౌతమ్ 632 ర్యాంకు సాధించారు.

నిరుపేద మహిళకు చేయూత



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు , సర్పంచ్

కేతేపల్లి : చీకటిగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధ మహిళకు సొంతవాళ్లు ఎవరూ లేక అద్దె ఇంట్లో ఒంటరిగా నివాసం ఉంటోంది. ఆమె దీనస్థితిని తెలుసుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు గురువారం రూ.5వేల నగదు, 25 కిలోల బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కృష్ణప్రసాద్, స్థానిక సర్పంచ్ కోట వెంకటేశ్వరావు, గ్రామస్తులు నల్లపు నాగేశ్వరావు, ఎం.నర్సయ్య, సునీత, మురళి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు సాయిచంద్ మృతికి సంతాపం



నకిరేకల్ : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంపీపీ శ్రీదేవి, తదితరులు

నకిరేకల్ : ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచంద్ చిత్రపటానికి గురువారం నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, మర్రూరు సర్పంచ్ వలిశెట్టి స్వప్న, నాయకులు కొండ వెంకన్న, గాదగోని కొండయ్య, చెవుగోని శ్రీను, శిగ శ్రీను, గంగాధర పద్మ తదితరులు ఉన్నారు.

చిట్యాల : ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్‌కు చిట్యాలలో గురువారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిచంద్ చిత్రపటానికి మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. రూపని రామచంద్రం, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కొసనం అశోక్, జిట్ట భిక్షం, జిట్ట శేఖర్, బుగ్గ రాములు, ఎస్‌కె. అక్రం, కొండకింది వెంకట్‌రెడ్డి, పాల భిక్షం, సల్ల రాజు, శ్రీహరి, నూనె శ్రీకాంత్, గాలి ఆంజనేయులు, బెల్లం ప్రవీణ్ పాల్గొన్నారు.

కేతేపల్లి : తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతికి కేతేపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మట్టి సునీత, మట్టి సాల్మన్, డి.సంపత్, బాలు, నర్సింహ పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ మృతి పట్ల శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఒక గొప్ప గాయకుడిని కోల్పోయిందని, ఎంతో భవిష్యత్తు ఉన్న నాయకుడు మరణించడం కలిచి వేసిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సాయిచంద్ తన ఆటపాటలతో ఉద్యమాన్ని ఉధృతలూగించారని అన్నారు. సాయిచంద్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

శ్రీనివాస్‌శర్మ సేవలు ప్రశంసనీయం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌శర్మ అందించిన సేవలు ప్రశంసనీయమని యూనియన్ ప్రతినిధులు కొనియాడారు. గురువారం నల్లగొండలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల ప్రతినిధుల జనరల్ బాడీ సమావేశంలో పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన శ్రీనివాస్‌శర్మను యూనియన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. యూనియన్ జనరల్ సెక్రటరీ ఆర్.శ్రీరాం, ఉపాధ్యక్షుడు కెఎస్ నందన్, డీజీఎం ప్రశాంత్‌కుమార్ బరియర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీధర్, సుమన్ కుమార్, నర్సింహ, కోశాధికారి ప్రవీణ్, హెడ్‌క్వార్టర్ డీజీఎస్ శాండిల్య, ఆఫీసర్స్ అసోసియేషన్ డీజీఎస్ శ్రామిక్ భ్రమరాంబ, పి.సైదులు, ఎన్.వెంకటేశ్వర్లు, రాములు, మాధవరెడ్డి, పి.చిన్నపరెడ్డి, మహేష్, సుబ్బారావు, జగన్ నాయక్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ అర్బన్ : అవంతీపురంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ముడావత్ రవినాయక్ అన్నారు. గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అవంతీపురం గ్రామంలో ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. నాగిరెడ్డి మంగారెడ్డి, పఠాని శ్రీను, పర్వతం, లింగయ్య పాల్గొన్నారు.

నగదు బదిలీ చేయాలి

మునుగోడు : ఉప ఎన్నిక సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గొర్రెల కాపరులకు నగదు బదిలీ చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలో గొర్రెల పెంపకందారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అప్పులు చేసి డీడీలు చెల్లించి నెలలు గడుస్తున్నా గొర్రెలను అందజేయకపోవడం బాధాకరమన్నారు, ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ గౌరవాధ్యక్షుడు బండ శ్రీశైలం, జిల్లా అధ్యక్షుడు మల్లేశం, సాగర్ల లింగస్వామి, ముత్యాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చామల యాదగిరిరెడ్డికి నివాళి

శాలిగౌరారం : రామగిరికి చెందిన స్వాతంత్య్ర సమరయోధుడు చామల యాదగిరిరెడ్డి 101వ జయంతిని మండల కేంద్రంలోని వల్లభాయిపటేల్ విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, బీఆర్‌ఎస్ నాయకులు చామల వెంకటరమణారెడ్డి, సురేందర్‌రెడ్డి, బండపల్లి కొమరయ్య, గోదల వెంకట్‌రెడ్డి, గూని వెంకటయ్య, యాదయ్య, శ్రీను, కృష్ణమూర్తి, వీరయ్య, కంది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రైల్వే మంత్రికి కృతజ్ఞతలు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ, మిర్యాలగూడ స్టేషన్‌లలో నారాయణాద్రి, విశాఖ, చెన్నై, నర్సాపూర్, డెల్టా ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపాలని నిర్ణయించడంపై కేంద్ర రైల్వే శాఖ మంత్రికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ నెలలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి నేతృత్వంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రికి వినతి పత్రం అందజేశామని, దాని వల్లనే ఇక్కడ ప్రయాణికుల సౌకర్యార్థం ఆయా రైళ్లను నిలపాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



నల్లగొండలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నకిరేకల్ : పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామగిరి(నల్లగొండ) : తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని ప్రధాన ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని పానగల్లు ఛాయా సోమేశ్వరాలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం ఎదుట ఉన్న కోనేరులో దీపాలు వదిలారు. అనంతరం శివుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల..

నల్లగొండ పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఆలయ చైర్మన్ చకిలం వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను నకిరేకల్ పట్టణంలోని వివిధ ఆలయాల్లో గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూజలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఆలయ చైర్మన్ బోనగిరి వెంకటేశ్వర్లు వార్డు కౌన్సిలర్ గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో గల ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. చెర్వుగట్టులోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి, గోపలాయపల్లి సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ నవీన్‌కుమార్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో గురువారం తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేదమంత్రాల నడుమ మహాయజ్ఞాన్ని నిర్వహించారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాసశర్మ, జితేందర్, ఇల్లెందుల కృష్ణమూర్తి, రాంమూర్తి, రాపోలు వెంకటేశ్వర్లు, బండారు అరుణ్‌గుప్తా, సైదులు, స్వరూప, మణెమ్మ, శోభ పాల్గొన్నారు.

కేతేపల్లి : తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో గల శివాలయాలు గురువారం భక్తులతో కిటకిటలాడాయి. ఇనుపాముల, గుడివాడ, కేతేపల్లి గ్రామాల్లోని శివాలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. శివలింగాలకు అభిషేకాలు నిర్వహించారు.

మర్రిగూడ : తొలి ఏకాదశి సందర్భంగా ఆయా గ్రామాల ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలతోపాటు శ్రీసీతారామచంద్ర భక్త హనుమాన్ సేవా సమితి అలకాపురి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కండె జంగయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అర్థం దామోదర్, మిర్యాల రఘురాములు, మంచుకొండ రాంబాబు, అర్థం శ్రీనివాస్, ఊరె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లి : గుడివాడ శివాలయంలో..



కట్టంగూర్ : శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో..



నార్కట్‌పల్లి : చెర్వుగట్టులో..



జిల్లా కేంద్రంలోని రామాలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

పేద రెడ్డి కులస్తులకు ఆర్థిక భరోసా కల్పించాలి

చిట్యాల : రాష్ట్రంలోని పేద రెడ్డి కులస్తులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. చిట్యాలలో గురువారం జరిగిన రెడ్డి కులస్తుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 12 శాతం జనాభా ఉన్న రెడ్డి కులస్తుల్లో 30 శాతం వరకు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారని, వారిని గుర్తించి రెడ్డి బంధు పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నర్రా సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సామ రామిరెడ్డి, లెంకల పాపిరెడ్డి, నర్రా అనంతరెడ్డి, సింగిరెడ్డి యాదగిరిరెడ్డి, బుర్రి శేఖర్‌రెడ్డి, బుర్రి నర్సింహారెడ్డి, పిశాటి భగవంతరెడ్డి, దండా జగన్మోహన్ రెడ్డి, పిట్ట మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూనె వెంకటస్వామి

గ్రూప్-4 పరీక్షకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు

మిర్యాలగూడ టౌన్ : గ్రూప్-4 అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు రేపు (శనివారం) ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ తెలిపారు. గురువారం స్థానిక ఆయన చాంబర్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థిని ఎలాంటి ఆటంకం కలుగకుండా ఉండాలన్నారు. ప్రధాన కూడళ్లో ఆర్టీసీ సిబ్బందిని అప్రమత్తం చేసి పరీక్ష అభ్యర్థులను సురక్షితంగా కేంద్రాలకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.